



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 15 జూన్ 2025 పేజీలు 8


# కాంగ్రెస్, కమ్యూనిస్టులవి సన్నాయి నొక్కులు

- కమీషన్‌లు కాలయాపనలు వద్దు
- కేసిఆర్‌కు కుర్చీ దొరకలే..నల్లమల పులి తట్ట మట్టి ఎత్తలే
- బీజేపి వ్యతిరేకులకు ఆపరేషన్ సింధూర్ సమాధానం
- బీజేపి ఎంపి రఘునందన్ రావు




సమావే శంలో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్ రావు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 14): ఓ వైపు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిభిరాలపై భారత వాయుసేన విరుచుకు పడి సర్వనాశనం చేస్తే మరోవైపు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల నాయకులు సన్నాయి నొక్కులు నొక్కుతూ మాట్లాడుతున్నారని బీజేపి ఎంపి రఘునందన్ రావు మండి పడ్డారు. శనివారం పట్టణంలోని బీజేపి పార్టీ కార్యాలయంలో పదకొండు సంవత్సరాల మోడీ పాలనపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ ప్రధాని మీడియా ముందుకు వచ్చి 9 వతేదీన తాము యుద్ధానికి సిద్ధమవుతున్న తరుణంలోనే అంతకు ముందు రోజే రాత్రే భారత వాయుసేన తమ ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చే సిందని చెప్పాడనే విషయాన్ని గుర్తుచేశారు. భారత యుద్ధవిమానాలు కూలిపోయాయని, యుద్ధం లెక్కులు చెప్పాలని సన్నాయి నొక్కులు నొక్కే వారికి ఈ దేశంలో ఉండే అర్హత లేదన్నారు. టెర్రరిస్టులకు ఆశ్రయం ఇచ్చి పెంచిపోషిస్తున్న పాకిస్థాన్ పై భారత ప్రభుత్వం దాడి చేయలేదని కేవలం ఆ దేశంలో ఉన్న ఉగ్రవాద శిభిరాలపై దాడి చేసి అక్కడి ప్రజలకు ఎలాంటి హాని కలిగించలేదన్నారు. మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మున్సిపల్ మాజీ చైర్మెన్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 14): కొడంగల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ జగదీశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.

## 7 ఏళ్ల బాలికపై కన్న తండ్రి అత్యాచారం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 14): నేటి సమాజంలో ఆడ బిడ్డలకు రక్షణ కరువైంది. తమ ఆలనా, పాలన చూసుకుని, తమకు రక్షణ కల్పించాల్సిన కన్న తండ్రే బిడ్డలపై అత్యాచారానికి పాల్పడుతున్నారు. మిగతా 2లో



### ఆదర్శవంతమైన కార్పొరేషనగా

## బిజెఎంసిని తీర్చి దిద్దుతాము

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 14)బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ లో రూ.691.90 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కమిషనర్ శరత్ చంద్ర. కార్పొరేషన్ పరిధిలోని 8,9,10 , 11 డివిజన్ లోని వివిధ కాలనీ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు సి .సి. రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. మిగతా 2లో

### దాడికి పాల్పడిన వారిపై

## చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి

-రైతుల పొలాల్లో నుంచి అక్రమంగా, దౌర్జన్యంగా రోడ్డు వేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి -దళిత ప్రజా సంఘాల నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 14): రైతుల పంట పొలాల్లో నుంచి అక్రమంగా, దౌర్జన్యంగా రోడ్డు వేసిన కాంట్రాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కేవీపీస్, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి, అంబేద్కర్, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మిగతా 2లో



# కాంగ్రెస్, కమ్యూనిస్టులవి సన్నాయి నొక్కులు

*మొదటిపేజీ తరువాయి...* నిరంతరం శాంతిని కోరుకునే భారతదేశం 2047 వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు పోతుందని అన్నారు. మోదీ సుపరి పాలన చూసి తట్టుకోలేక ప్రతిపక్షపార్టీలు చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమని, ప్రజలు వాటిని నమ్మే పరిస్థితి లేదన్నారు. భారతదేశాన్ని 11 ఏళ్లలో ఎంతో అభివృద్ధి పథంలో ప్రధాని మోదీ నడిపిస్తున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా 12 లక్షల వరకు ఇన్‌కంటాక్స్ ఎక్జెమ్షన్ అందించిందన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రైక్స్‌తో ఎప్పటి కప్పుడు స్పందిస్తూ ప్రపంచదేశాలకు భారత్ సత్తా చాటి చెప్పామన్నారు. పదేళ్ల పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కట్టడానికి కేసీఆర్‌కు కుర్చీ దొరకలేదన్నారు. అదేరీతిన నల్లమల పులి అని చెప్పుకునే పాలమూరు నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోనికి వచ్చి 18 నెలలు గడచినా పది తట్టల మట్టి పోయలేదని ఎద్దేవా చేశారు. కేంద్రంలో 2014లో బీజేపీ అధికారంలోనికి వచ్చిన నాటి నుండి నేటి వరకు భారతదేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. మహిళల గౌరవాన్ని పెంచేవిధంగా ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ మిషన్, టెర్రరిస్టులు మహిళల భర్తలను పహల్గామ్ దాడిలో పొట్టన పెట్టుకుంటే ఇద్దరు మహిళలతో ఆపరేషన్ సిందూర్ పేరిట వారికి తగిన శాస్తి చేశారని గుర్తుచేశారు. ఒసామాబిన్‌లాడెన్ వంటి వాడు అమెరికా ట్విన్ టవర్స్ కూల్చివేయగా పాకిస్థాన్ తన దేశంలో మిలటరీ స్థావరాల పక్కనే ఆశ్రయమిచ్చిందని, పాకిస్తాన్ కు వంత పాడటానికి అమెరికాకు సిగ్గుండాలన్నారు. జమ్మూకాశ్మీర్ ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసి ఉగ్రవాదాన్ని ప్రేరేపితం చేయాలన్న పాక్‌కు మోదీ ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పిదన్నారు. భారత్ పాక్‌తో యుద్ధం చేయలేదని కేవలం ఉగ్రవాద శిభిరాలపై దాడి చేయడంతో పాటు పాక్ కుట్రపూరిత ఆలోచనలకు వారి ఎయిర్ బేస్‌లను ధ్వంసం చేసిందన్నారు. తెలంగాణలో దుబ్బాక ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వం ఫోన్లు ట్యాపింగ్ చేస్తుందని ఆనాడే చెప్పానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కూడా కమీషన్ల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్, నాయకులు అంజన్‌కుమార్, డాక్టర్ ప్రేమ్‌రాజ్, బొక్క నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం, బోసుపల్లి ప్రతాప్, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, దేపల్లి అశోక్‌గౌడ్, కక్కునూరి వెంకటేశ్ గుప్తా, డాక్టర్ టంగుటూరి విజయ్‌కుమార్, కమ్మరి భూపాలచారి, కందూరి మనోహర్ రెడ్డి, ప్యాట అశోక్, చెల్ల వెంకటేశ్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### దాడికి పాల్పడిన వారిపై

# చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి

*మొదటిపేజీ తరువాయి...*
కొడంగల్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంకటయ్య, కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సంఘం కొత్తూరు చంద్రయ్య, కొడంగల్ అంబేద్కర్ సంఘం యు.రమేష్ బాబు, డివైఎఫ్ఐ సభ్యుడు దస్తప్ప మాట్లాడుతూ బెల్కటూర్ గ్రామ నిందితులను అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ దళితుల పక్షాన నిలబడి పోరాడుతున్న దళిత ప్రజా సంఘాల నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గు చేటన్నారు. వెంటనే అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సొంత గ్రామం బెల్కటూరు లో దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం, దళితులు పెళ్లి చేసుకొని భరత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్రకులస్తులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. కుల వివక్ష, అంటరానితనం, దళితులపై దాడులు చేయడం సరైంది కాదన్నారు. తాండూర్ మండలంలోని బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే18 న వివాహం చేసుకొని అదే రోజు భరత్ ఊరేగింపు చేస్తున్న సందర్భంలో దళిత పెళ్లి కుమారుడి పెండ్లి భరత్ ఊరేగింపును అడ్డుకొని దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సం.ఎం రాలు అవుతున్నా... కులవివక్ష, అంటరానితనం దళితులపై దాడులు, దౌర్జన్యం నిరంతరం కొనసాగుతున్నా... అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గంలోని పర్సాపూర్, రేగడి మైలారం గ్రామాల్లో దళితుల పంట పొలాల్లో నుంచి అక్రమంగా రోడ్డు వేసి భయ భ్రాంతులకు గురి చేసి బెదిరిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆ గ్రామాన్ని సందర్శించి పూర్తి స్థాయి విచారణతో చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు లక్ష్మప్ప, దప్పు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎంఈఓ పాండు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 14 ): ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈఓ పాండు చెప్పారు. మండల పరిధిలోని గౌరారం గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా మూతబడిన ప్రభుత్వ పాఠశాలను బడిబాట కార్యక్రమంలో గ్రామస్తులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాల పై ప్రజలకు విశ్వాసాన్ని కలిగించడానికి ప్రభుత్వము, అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో విద్యార్థులు హాజరు శాతం తక్కువగా నమోదు కావడంతో గత ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగామూతపడిన పాఠశాలలను తిరిగి తెరిపించి పేద విద్యార్థులకు విద్యను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా విద్యాధికారి ప్రోత్సాహంతో మండలంలోని గౌరారం గ్రామంలో గత 5 సంవత్సరాలుగా జీరో ఎన్రోల్మెంట్ తో మూతపడిన ప్రాథమిక పాఠశాలను బడిబాట కార్యక్రమంలో భాగంగా తిరిగి ప్రారంభించి విద్యార్థులను బడిలో చేర్పించి నట్లుఆయన చెప్పారు. ఈనెల 9న గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తీర్మానించి గ్రామంలోని విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రైవేట్ పాఠశాలకు పంపొద్దని విద్యార్థుల తల్లిదండ్రుల ఒప్పించి తీర్మానం చేయించినట్లు ఆయన వివరించారు. శెట్టిపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసాచారి గౌరారం పాఠశాలకు డిప్యుటేషన్ పై పంపించడం జరిగిందని ఎంఈఓ తెలిపారు. ఉపాధ్యాయుడు గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని వారికి చెప్పినట్లు వివరించారు. తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు పంపడానికి నిశ్చయించుకుని గ్రామానికి చెందిన 15 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు అదే పాఠశాలకు మరో ఉపాధ్యాయుని కేటాయించడం జరుగుతుందని ఎంఈఓ పాండు చెప్పారు.



# 7 ఏళ్ల బాలికపై కన్న తండ్రి అత్యాచారం

*మొదటిపేజీ తరువాయి...* ఓ కామాంధుడు, కసాయి తండ్రి తన కన్న బిడ్డ అని చూడకుండా, ఏడేళ్ల చిన్నారి బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పహాడీ షరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో నివాసముంటున్న వరికుప్పల తిరుపతమ్మ, తన కూతురు రేణుకను 10 సంవత్సరాల క్రితం యంజల శివ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేసింది. వారికి ఒక బాబు, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. పెద్దకూతురు వయస్సు 7 ఏళ్లు. అయితే 4 సంవత్సరాల క్రితం యంజల రేణుక అనారోగ్య కారణాల వల్ల మరణించింది. దీంతో చిన్నారుల ఆలనా పాలన తన అమ్మమ్మ తిరుపతమ్మ చూసుకుంటుంది. ఈ నేపథ్యంలో చిన్నారులు తన తండ్రి శివ వద్దకు వెళ్తామని కోరగా తిరుపతమ్మ అంగీకరించింది. దీంతో వారు ఈనెల 12న శ్రీరామ కాలనీలో ఉంటున్న తమ తండ్రి వద్దకు వచ్చారు. అదే రోజు రాత్రి 12:గంటలకు మద్యం తాగిన నిందితుడు శివ తన పెద్ద కూతురు(7) చిన్నారి బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఊపిరి ఆడక బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి నిందితుడని చితకబాదారు. మరుసటి రోజు 13న ఉదయం బాలిక అమ్మమ్మతో కలిసి కసాయి తండ్రి అయిన నిందితుడు శివపై పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండ్ తరలించారు.

### ఆదర్శవంతమైన కార్పొరేషనగా

# బిజెఎంసిని తీర్చి దిద్దుతాము

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఇప్పటికే కార్పొరేషన్ లో కోట్లాది రూపాయల తో అభివృద్ధి పనులు చేపట్టామని. మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో , మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి.మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మునిసిపల్ అధికారులు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకంకు దరఖాస్తు చేసుకోండి

### వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 14) ఆమనగల్లు మండలంలో నూతనంగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు లేక తహసిల్దార్ చే డిజిటల్ సంతకం చేసిన కాపీని పొందిన రైతులు రైతు భరోసా పథకం కు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ కోరారు. 2025 - 26 వానాకాలం పంట కు ఈనెల 5వ తేదీలోగా పాస్ పుస్తకాలు పొంది దరఖాస్తు చేసుకొని వారు అర్హులని ఆయన చెప్పారు. అర్హత ఉన్న రైతులు తమ రైతు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్ జిరాక్స్ లను జతపరిచి రైతు భరోసా ఫారం ను నింపి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఈ నెల 18 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. అదే సమయంలో ఎవరైనా రైతులు తమ రైతు భరోసా బ్యాంకు అకౌంటు ను మార్చుకోదలచిన వారు సైతం ఈ నెల 18 వ తారీకు వరకు మార్చుకోగలరని ఏవో శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

## లోక్ అదాలత్ ద్వారా 166 కేసులు పరిష్కారం




ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 14) : జాతీయ లోక్ అదాలత్ ద్వారా శనివారం ఆమనగల్లు ప్రథమ శ్రేణి కోర్టులో 166 కేసులు పరిష్కరించబడ్డాయని ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప తెలిపారు. ఆమనగల్లు కోర్టు పరిధిలోని తలకొండపల్లి, మాడుగుల, కడ్తాల్, ఆమనగల్ పోలీస్ స్టేషన్లలో నమోదైన వివిధ కేసులు పరిష్కరించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఇరువురు కక్షిదారులు రాజి ద్వారా కేసులు పరిష్కరించుకోవడం జరిగిందని మరికొన్ని కేసులకు జరిమానా విధించినట్లు ఆమె వివరించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెద్దల సమక్షంలో మాట్లాడుకుని రాజీ పడితే కేసులకు సంబంధించి పరిష్కారం లభిస్తుందని న్యాయమూర్తి కాటం స్వరూప తెలిపారు. సమావేశంలో కార్తీక్ ఏపీపీ, సీఐలు జానకిరామ్ రెడ్డి, సిహెచ్ గంగాధర్ ,టి వేణుగోపాల్, ఎస్సైలు వెంకటేష్ శ్రీకాంత్, ఎక్సైజ్ సీఐ బద్యానాయక్, కోర్టు సిబ్బంది, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## 7వవార్డులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీలోని 7వ వార్డు హనుమాన్ నగర్, గాజులవాడ, అంబేద్కర్ నగర్, కాలనీలలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు శనివారం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఏడవ వార్డులో 17 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో పది మంది ఇండ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించినట్లు మాజీ సర్పంచి బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు, ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. వార్డు ఆఫీసర్ శ్రీలత, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు జ్యోతి, మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, బాలు నాయక్, నాయకులు నేరటి చిన్న, బృంగి ప్రవీణ్, వర్కాల భాస్కర్ రెడ్డి, మబ్బు సాయిలు, చంద్రకాంత్ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, రావుల శ్రీనివాసులు, రేష్మా బేగం, ఝాన్సీ, జ్యోతి, గంగావతి, రాహుల్, శేఖర్, సైదులు యాదవ్, ఆంజనేయులు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో ఎగ్ బిర్యానీ ఏర్పాటు



**పదర, మేజర్‌న్యూస్:** మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో శనివారం నాడు అంగన్వాడి కేంద్రాలలో ఐదు సంవత్సరాలలోపు బాల బాలికలకు ఎగ్గ బిర్యానీ ఏర్పాటుచేసి అందించారు. అంతకంటే ముందు విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో నాలుగవ అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి టీచర్ మంజుల మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో అదనపు పౌష్టిక ఆహారం అందించడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎగ్ బిర్యానీ ప్రవేశపెట్టిందని ఆమె అన్నారు. అదేవిధంగా ఇంగ్లీష్, తెలుగు, పిల్లలకు నేర్పించడం జరుగుతుందని తల్లిదండ్రులు తమ తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలలో ఇప్పించాలని ఆమె విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా కేవలం ఐదు ఎకరాలకు మాత్రమే ఇవ్వాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే రైతు భరోసా కేవలం ఐదు ఎకరాలకు మాత్రమే ఇవ్వాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహ విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్ మరియు రబీ సీజన్ లో సరి అయిన సమయంలో రైతులకు వారివారి బ్యాంక్ ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని కోరారు. భూమి ఎన్ని ఎకరాలు ఉన్న కేవలం సాగు చేసిన ఐదు ఎకరాలకు మాత్రమే ఈ పథకం అమలు చేయడం వలన బీద రైతులకు న్యాయం జరుగుతుందని అలాగే ప్రభుత్వానికి కూడా ఆర్థిక భారం తగ్గుతుంది తెలిపారు. పింఛన్లు,రైతు భరోసా ,రేషన్ బియ్యం,ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించి అధికారుల పర్యవేక్షణలో ఉన్నతమైన విద్య మరియు రాష్ట్రంలో ప్రజలందరికీ మంచి వైద్యం అందిస్తే చాలు ఆ ప్రభుత్వాలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోయారని గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబాలను రామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలం పెనిమిళ్ళ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లి సత్యనారాయణ తల్లి అల్లి ఎర్రమ్మ మరియు ఈరాట్వాని పల్లి గ్రామానికి చెందిన గుండెమోని నారయ్య మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం నింపి మృతి చెందిన కుటుంబాలను పరామర్శించినా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు సిబిఎం చైర్మన్ అనురాధ గారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి రంగారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొనడం జరిగింది.

# నరేంద్రుని పాలన జనరంజక పాలన

### - బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** దేశంలో నరేంద్రుని పాలన జనరంజక పాలన అని బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ అన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి కార్యాశాల కార్యక్రమం శనివారం కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించారు, ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మట్టనరేష్ గౌడ్ పార్టీ పతాకా విష్కరణ చేసి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన గత11 ఏళ్లలో అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకుపోతోం దన్నారు, కేవలం 11 ఏండ్లల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ విశేష కృషి వలన జిడిపిలో నాలుగో స్థానానికి ఎగ బాకడమే కాకుండా దేశంలోని 27 కోట్ల మంది పేద ప్రజలను పేదరికం నుంచి దూరం చేసి మధ్యతరగతి ప్రజలుగా మార్చిన గొప్ప నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు, ప్రపంచ దేశాలను ఉక్కిరిబిక్కిరి చేసిన కరోనా రోగానికి వ్యాక్సిన్ అందించి ప్రపంచాన్ని మోడీ కాపాడారని అన్నారు, పెహల్గాం తీవ్రవాద దాడిలో పాల్గొన్న ముష్కర మూకలకు, తీవ్రవాద అనుకూల పాకిస్తాన్ కు సరైన బుద్ధిచెప్పి ప్రపంచానికి భారతదేశ యుద్ధ శక్తిని చాటారని తెలిపారు, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారని అన్నారు. కుల మతాలకతీతంగా తీసుకు వచ్చిన ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం విమాన ప్రమాదంలో మరణించిన వారికోసం మౌనం పాటించి నివాళులు అర్పించారు, నూతనంగా ఎన్నికైనటువంటి పట్టణ కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు బండల రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి నారేడ్ల శేఖర్ రెడ్డి, మాజీ మండలం అధ్యక్షులు సురేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, సింగల్ విండో వైస్ చైర్మన్ శ్యాంసుందర్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు నోముల రవీందర్ రెడ్డి, పుట్ట మల్లేష, మండల కార్యదర్శులు పి, లింగారెడ్డి, సైదులు గౌడ్, బీజేపీ ఆకార్యవర్గ సభ్యులు మందరాజు రెడ్డి, కరుణ రెడ్డి సురేష్ గౌడ్, కిరణ్ రెడ్డి, సంతోష్ నాయక్ బీజేవైఎం నాయకులు నాప శివసేన, బూత్ అధ్యక్షులు ఆనంద్, ఆంజనేయులు, విజయ్, సాయిబాబా, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి

### - జిల్లా కేంద్రంలో జనంసాక్షి జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలతో నిరసన



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** జనంసాక్షి ఎడిటర్ రెహమాన్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం జనంసాక్షి జర్నలిస్టులు నల్లబ్యాడ్జీల ను దరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనంసాక్షి నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో సందు యాదగిరి మాట్లాడుతూ పెద్దధన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై వరస కథనాలను ప్రచురించిన జనంసాక్షి పత్రిక ఎడిటర్ ఎం.ఎం.రహమాన్ పై రాజోలీ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. మా పత్రిక ఎడిటర్ రహమాన్ గద్వాల జిల్లాకు చెందడంతో ఆ ప్రాంతంతో ఆయనకు అనుబంధం ఉందని, ఈ నేపథ్యంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత ఎనిమిది నెలలుగా ఆ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటాల్ని జనంసాక్షి పత్రిక వరుస కథనాలు రాసిందని ఆయన తెలిపారు. పెద్దధన్వాడలో రైతులు ఆందోళన చేసిన రోజు అనగా జూన్ 4న రహమాన్ హైదరాబాద్‌లోనే ఉన్నాడని, ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ పరీక్షా కేంద్రంలో హిస్టరీ సబ్జెక్టు పరీక్షను కూడా రాశారని పేర్కొన్నారు. అంతేకాకుండా గతంలో పెద్దధన్వాడలో జరిగిన ప్రత్యక్ష ఆందోళనలలో ఏనాడూ రహమాన్ పాల్గొనలేదన్నారు. కేవలం అక్కడి రైతులు చేసిన ఆందోళనలకు సంబంధించి జనంసాక్షి పత్రిక నిత్యం కథనాలను ప్రచురించిందని, దీనిపై అక్కసు పెంచుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం, ఎడిటర్ రహమాన్‌ను ప్రధాన నిందితుల జాబితాలో చేర్చడం భావ ప్రకటన,పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టులాంటిదిగా భావిస్తున్నామని అన్నారు. ఉద్దేశపూర్వకంగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఏ2 నిందితుడిగా రహమాన్‌ను చేర్చడం విచారకరమన్నారు. జనంసాక్షి ఎడిటర్‌పై నమోదైన 30 సెక్షన్లను వెంటనే ఉపసంహరించు కోవాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరపకుండా జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసిన రాజోలి ఎస్సై జగదీశ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కొండకింది మాధవరెడ్డి, జనంసాక్షి నాగర్ కర్నూల్ ఆర్సీ ఇంచార్జి బైరెడ్డి వెంకట్ రెడ్డి, కల్వకుర్తి ఆర్సీ ఇంచార్జి ముత్యాల నరేష్, అచ్చంపేట ఆర్సీ ఇంచార్జి పందిరి శ్రీధర్, తిమ్మాజీపేట మండల రిపోర్టర్ అల్లంపల్లి రమేష్ బాబు,బిజినపల్లి మండల రిపోర్టర్ కరిగల్ల సుదర్శన్,ఉప్పునుంతల మండల రిపోర్టర్ కొమ్ము విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారుల ఉచిత విద్యుత్తు పెండింగ్ బిల్లులను చెల్లించాలి

### - ఈనెల 17న ఇందిరా పార్క్ హైదరాబాద్ మహా ధర్నా జయప్రదం చేయాలి

### - రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు గౌరయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** రజక వృత్తిదారుల ఉచిత కరెంటు బకాయి బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు గౌరయ్య అన్నారు. రజకుల సమస్యల సత్వర పరిష్కారానికి డిమాండ్ చేస్తూ ఈ నెల17 ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ హైదరాబాద్ వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమంలో భాగంగా శనివారం లింగాలలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి ధర్నా కరపత్రాలు విడుదల చేశారు. రజక, నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు జీ.వో నెం. 2 ప్రకారం 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ద్వారా వృత్తిదారులు ఉపాధి పొందుతున్నారని గుర్తుచేశారు. గత సంవత్సరంన్నర కాలంగా ఉచిత విద్యుత్తు పథకానికి రజకులకు రూ. 187కోట్లు, నాయి బ్రాహ్మణులకు రూ. 43కోట్ల పెండింగ్ బకాయి బిల్లులు బడ్జెట్ ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లించలేదన్నారు. అట్టి పెండింగ్ బిల్లులు పెరిగిపోవడంతో విద్యుత్ శాఖ వృత్తిదారులే బిల్లులు చెల్లించాలని కరెంటోలు తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కొన్నిచోట్ల కనెక్షన్లు కూడా తొలగించివేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. ఇస్త్రీకి అద్దెకు తీసుకున్న షెట్టర్ యజమానులు లాండ్రీ షాపులను ఖాళీ చేయాలని వత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కొక్క వృత్తిదారుడికి 60 నుంచి 70 వేల వరకు కరెంటు పెండింగు బిల్లులు ఉన్నాయన్నారు. వాటిని వెంటనే ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసి విద్యుత్ శాఖకు పూర్తిగా చెల్లించి(జీరో) బిల్లు అయ్యే విధంగా చేయాలని పలుమార్లు వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఉచిత కరెంట్ బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని, కరెంటోళ్ళ వేధింపులు ఆపాలన్నారు. ఉచిత విద్యుత్ పథకం క్యాటగిరి ఎల్టి - 2, ఎల్టి - 4కు మార్పు చేయాలన్నారు. బీమా పథకం ఏర్పాటు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకం అర్హులైన రజక యువతకు ఇవ్వాలన్నారు. మున్సిపల్ పట్టణాల్లో జీ.వో. 94 ప్రకారం 141 మోడ్రన్ ధోబీ ఘాట్లు పనులు వెంటనే పునరుద్ధరించాల న్నారు. రజక వృత్తిదారులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన వృత్తి దారులందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరా పార్కు వద్ద 17 న నిర్వహించే ధర్నా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సంతోష్, శ్రీనివాసులు, బాలీశ్వర్, నర్సింహ్మ, రవి, లక్ష్మయ్య, నాయి బ్రహ్మణ సంఘం నాయకులు అశోక్, మధు, రంజిత్, భాస్కర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో చదువు వెన్నెముక లాంటిది

▶▶ మనిషి మారుతున్న కాలానికి అనుగుణంగా మార్చు కోవాలి ▶▶ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





మహేశ్వరం,మేజర్‌న్యూస్ (జూన్14) మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల అభిరుచిని గుర్తించి' వారిని ప్రోత్సహించాలని బలవంతపు చదువులు విద్యార్థుల పై ఒత్తిడిని పెంచుతాయని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు, శాసన మండలి సభ్యుడు బి దయానంద్ గుప్తాతో కలిసి శ్లోకా ఇంటర్నేషన్ స్కూల్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మధ్య తరగతి విద్యార్థులకు కూడా అతి తక్కువ ఖర్చుతో కార్పోరేట్ స్థాయిలో విద్యను అందించాలని పాఠశాల యాజమాన్యం దృష్టికి తెచ్చారు. సమాజ నిర్మాణంలో చదువు వెన్నెముక లాంటిదని, రాష్ట్రప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థుల కొరకు 25 ఎకరాలలో రెండు వందల కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నెలకొల్పి నిరుపేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి ప్రోత్స హిస్తుందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు ఉన్నత లక్ష్యంతో విద్యార్థులను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యరంగం ద్వారా సమాజాభివృద్ధికి కృషి చేయాలని, దేశ చరిత్ర సంస్కృతిని శ్లోకా స్కూల్ చాటిచెప్పాలని సూచించారు. మనిషి మనుగడ మారుతున్న కాలాన్ని బట్టి విద్యార్థులు అభిరుచులను గుర్తించి వారి తల్లి దండ్రులు ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞా శర్మ. మాజీ శాసన సభ్యులు. కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. పి.సి.సి. ప్రధాన కారదర్శులు. ఉప్పల శ్రీనివాస్ గుప్తా , మహేశ్వరం నియోజక వర్గం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, శ్లోకా స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సంగమేశ్వర గుప్తా, ఛైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ తేలుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఎగ్జికూటివ్ డైరెక్టర్ మనీష్ తోపాటు వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరిస్తాం..నష్టపరిహారం అందించండి

## ఎమ్మెల్యేతో వ్యాపారస్థుల వేడుకోలు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 14): పట్టణాభివృద్ధికి తామంతా సహకరిస్తామని కాని తమకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూడాలని కోరుతూ షాద్‌నగర్ పట్టణ వ్యాపారస్థులు స్థానిక ఎమ్మెల్యేను కలిసి విన్నవించారు. షాద్‌నగర్ పట్టణంలోని మెయిన్‌రోడ్ విస్తరణకు మున్సిపల్ శాఖ సిద్ధమైఐన తరుణంలో శనివారం మెయిన్‌రోడ్‌లోని వ్యాపార సముదాయాల యజమానులు, వ్యాపారస్థులు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. రోడ్డు విస్తరణ మూలంగా కోట్ల రూపాయల విలువైన ఆస్థి నష్టం వాటిల్లుతుందని వాపోయారు. కొందరు వ్యాపారస్థులకు కేవలం చిన్న చిన్న విస్తీర్ణంలో దుకాణాలున్నాయని రహదారి విస్తరణతో అవి కాస్త కనుమరుగవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఆర్థిక నష్టం వాటిల్లకుండా నష్టపరిహారం చెల్లించేలా చూడాలని కోరారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ పెరుగుతున్న జనాభా, రద్దీకి అనుగుణంగా రహదారుల విస్తరణ ఎంతో ప్రధానమన్నారు. వ్యాపారస్థులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం ద్వారా వారికి పరిహారం అందే లా చూస్తానని హామీఇచ్చారు. పట్టణాభివృద్దిని దృష్టిలో పెట్టుకుని అందరూ సహకరించాలని కోరారు. మన భవిష్యత్ తరాల కోసం మనం కొంత త్యాగం చేయక తప్పదన్నారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో వ్యాపారస్థులు పల్లబట్ల మోహన్‌రావు, గజవాడ నర్సింలు, కొట్ర రఘు, రవి, గోపాల్‌చారి, నాగిళ్ళ ప్రభాకర్, నాగిళ్ల ప్రకాశ్, గందె సురేశ్, కమ్మదనం సుధాకర్,ప్రవీణ్, పల్లాటి శ్రీనివాస్, నర్సింలు, షంషీర్, ఎంసాని శ్రీనివాస్, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్

▶▶ సీనియర్ సివిల్‌జడ్జీ దశరథ రామయ్య

▶▶ లోక్ అదాలత్‌లో 1271 కేసుల పరిష్కారం

▶▶ రూ.16లక్షల 62వేల 690జరిమానా




చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 14) ః కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని చేవెళ్ల కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య అన్నారు. చేవెళ్ల కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ లోక్‌అధాలత్‌లో 1271కేసులు పరిష్కరించి రూ.16లక్షల62వేల690లు జరిమానా విధించారు. అనంతరం ఎల్‌బినగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ జె.శ్యామ్‌కుమార్, రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జీ లక్ష్మణ్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చేవెళ్ల కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య మాట్లాడుతూ.... కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని, రాజీమార్గం ఎంచుకుని కేసులను లోక్‌అధాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. ఏళ్లపాటు పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీపడడం వల్ల తక్షణమే పరిష్కరించబడుతాయన్నారు. పైసా ఖర్చు లేకుండా ఇరువర్గాలకు న్యాయం జరిగేలా లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్‌అధాలత్‌లో పరిష్కారమైన కేసులు మరోసారి కోర్టును ఆశ్రాయించాల్సిన అవసరం ఉండదని చెప్పారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి పోలీసులు పూర్తి సహకారం అందించారని, కక్షిదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి పెండింగ్ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేశారని తెలిపారు. లోక్ అదాలత్‌లో డ్రంక్ అండ్ డ్రవ్ కేసులు ఎక్కువగా వచ్చాయన్నారు. ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ప్రజల్లో మార్పు తెచ్చేందుకు స్పెషల్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈలోక్ అధాలత్‌లో సీఐ భూపాల్‌శ్రీధర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.కృష్ణాగౌడ్, నర్సింలు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తలారి ప్రకాష్, శివరాజ్‌గౌడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కుమార్, న్యాయవాదులు బాలస్వామి, ఉపేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, మహేష్‌కుమార్, ముక్తర్ షరీఫ్, మల్లేష్, అమరేందర్‌రెడ్డి, అనంద్, ప్రవీణ, లోకేశ్వరిదేవి, శేఖర్, సీనియర్ సూపరింటెంట్ మహిపాల్, క్రిష్ణవేణి, కోర్టు సిబ్బంది నర్సింలు, అనిల్‌కుమార్, అనంద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# పార్టీ బలోపేతానికి యువత సైనికునిగా పని చేయాలి

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 14): పార్టీ బలో పేతానికి యువత సైనికుల్లా పనిచేయాలని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్ అన్నారు. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెఎల్‌ఆర్ ఆదేశాను సారం శనివారం గ్రామశాఖ అధ్యక్షులు చెవులపల్లి కృష్ణ ఆధ్వర్యంలో గ్రామ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల సుధాకర్, ఉపాధ్యక్షులు దేవేందర్ గౌడ్, కందుకూరి మహేష్, ప్రధానకార్యదర్శులు మద్దెల శశి, పగడాల భాస్కర్, సోషల్ మీడియా ఇంచార్జీ కత్తుల నరేందర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కత్తుల వెంకటేష్, మండల మాజీ సోషల్ మీడియా ఇంచార్జీ జగదీష్, కందుకూరు గ్రామశాఖ అధ్యక్షులు గాదె కుమార్,బూత్ అధ్యక్షులు కత్తుల రాజశేఖర్, కొంతం యుగంధర్‌రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు మలగల విజయ్, ఆనేగొని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే నిరుపేద వర్గాలకు న్యాయం

## –మార్కెట్ కమిటి డైరెక్టర్ భాస్కర్‌గౌడ్



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 14): కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు న్యాయం చేకూరుతుందని షాద్‌నగర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్‌గౌడ్ అన్నారు. కేశంపేట మండలం నిర్దవెల్లిలో శనివారం అంబేద్కర్ యువజన సంఘం భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి పనిచేస్తుందని, బడుగు, బలహీనవర్గాల ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రాజీవ్ యువవికాసం తదితర ఫథకాలను అందజేస్తుందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేదలు, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, నాయకులు వెంకట్‌రెడ్డి, దిద్దెల ముత్యాలు, జంగయ్య, కసాబ్ రాజేందర్, మల్లయ్య, యాదయ్య, పట్నం జంగయ్య, బోడ మల్లేష్, అశోక్, చంద్రయ్య, అంజనేయులు, అకుల రామకృష్ణ, బాలస్వామి, జానయ్య, శివ, భూషణ్, వంశీ, సురేష్, రజనీకాంత్, కృష్ణయ్య పాల్గొన్నారు.

# పేదింటి బాలిక చదువుకు ఆర్థిక సహాయం అందజేత

## సాయం అందించిన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ రామ్మోహన్ రావు



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 14) : మండలంలోని దాద్‌పల్లి గ్రామానికి చెందిన నేనావత్ చందనకు చదువు నిమిత్తం రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ రామ్మోహన్ రావు రూ. 3వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలిక చదువుకు పేదరికం అడ్డురావద్దని, బాగా చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్, బాలిక తల్లి అనిత, తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు



ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ కాపీలు అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్,14):**
అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు మేడ్చల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ తెలిపారు. శనివారం మూడు చింతలపల్లి పురపాలక సంఘ పరిధిలోని పోతారం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు వేసి శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు.

## ▸▸ గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి - ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్

ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్ మాట్లాడుతూ – "కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి గృహ కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతోంది," అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, మూడు చింతలపల్లి మాజీ ఉపసర్పంచ్ వెంకట రమణారెడ్డి, పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, నాయకులు హరి మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రుక్మారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీజీఓస్ సభ్యులు

## ▸▸ మేడ్చల్ జిల్లాకు బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరికి టీజీఓ సంఘం శుభాకాంక్షలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 14):**
మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరిని శుక్రవారం జిల్లా టీజీఓస్ (తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి, పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీజీఓస్ జిల్లా అధ్యక్షుడు జి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, "జిల్లాలో ప్రజాపాలన మెరుగుపడేలా అధికారులు కలెక్టరేట్ మద్దతుతో ముందుకు సాగుతారు" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కె. కురుమూర్తి, సహ అధ్యక్షులు కె. వెంకటేశం, ఉపాధ్యక్షులు రవీందర్, ఎం. రఘునందన్ గౌడ్, ఎం. కృష్ణ, ఝాన్సీరాణి, జె. విజయకమారి, సంయుక్త కార్యదర్శి ఆర్.యం.వి. ఆనంద రావు, కోశాధికారి డి. కరుణాకర్ రావు, కార్యాలయ కార్యదర్శి సాయికృష్ణ, కార్యవర్గ సభ్యులు ఎం. తిరుపతి పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికు శుభాకాంక్షలు తెలుపుచున్న టీజీవోస్

# దేశ సేవకు విద్యార్థులను సిద్ధం చేస్తోంది: శ్రీనేశ కుమార్

## ▸▸ బైసన్ అకాడమీ ప్రారంభించిన సైనిక్ వెల్ఫేర్ అధికారి శ్రీనేష్ కుమార్



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (జూన్, 14):**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన బైసన్ అకాడమీ శనివారం ప్రారంభమైంది. సైనిక్ వెల్ఫేర్ అధికారి శ్రీనేష్ కుమార్ (N.O.R) ఈ శిక్షణా కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,..
"ఇది కేవలం ఓ కోచింగ్ కేంద్రం కాదు, దేశ భద్రతలో సేవలందించే యువతను తీర్చిదిద్దే శిక్షణ కేంద్రం," అని పేర్కొన్నారు శ్రీనేష్ కుమార్. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైనిక్ స్కూల్, నవోదయలో ప్రవేశించేందుకు బైసన్ అకాడమీ గొప్ప అవకాశంగా నిలుస్తుందన్నారు. విద్యకు క్రమశిక్షణ, లక్ష్యంపై దృష్టి ఎంతో అవసరమని, ఇక్కడ అందే శిక్షణ ఆ రెండు లక్షణాలను అందిస్తుందన్నారు. నూతన తరానికి దేశభక్తితో కూడిన విద్య అవసరమన్న ఉద్దేశంతో ఈ అకాడమీ స్థాపించడంపై అభినందనలు తెలిపారు.
గౌరవ అతిథులుగా వీఆర్కే సెక్యూరిటీ ఏజెన్సీ సీఈఓ, రామారం నర్సింహ గౌడ్ లు పాల్గొన్నారు. అకాడమీ డైరెక్టర్లు టి. రాణి విక్టోరియా, ఎం.డి. ఇస్మాయిల్ షా మాట్లాడుతూ – "సైనిక్, నవోదయ, ఆర్ యంయస్ వంటి జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం సాధించాలనుకునే విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా సమగ్ర శిక్షణ అందించేందుకే ఈ అకాడమీని స్థాపించాం,"



అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కెప్టెన్ నరేందర్ మందా మాట్లాడుతూ – "బైసన్ అకాడమీ విద్యతో పాటు విలువలు నేర్పే వేదికగా నిలుస్తుంది. యువతలో లక్ష్య దృఢత పెంపొందించేలా శిక్షణ పద్ధతులు రూపొందించాం," అని తెలిపారు. ఈ అకాడమీలో సైనిక్ స్కూల్, నవోదయ, ఆర్మీ స్కూల్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్, రెసిడెన్షియల్ వసతి, శారీరక శిక్షణా మైదానాలు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం లభించనుంది. 2025–26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. వివరాలకు 96764 44248 / 91213 51429 నంబర్లలో సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, రాంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 14):**
రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గురునాథ్ రెడ్డిని సన్మానించారు. శుక్రవారం ఆయన జన్మదినం సందర్భంగా కొడంగల్ లో హస్నాబాద్ మాజీ సర్పంచ్ బీ.పకిరప్ప ఆధ్వర్యంలో నాయకులు పూల మాలలు, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్టీవో హన్మంతు, నర్సన్ గౌడ్, హన్మంతు, రాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన మహిపాల్ రెడ్డి

## ప్రధాన కార్యదర్శిగా ఎంపికపై కృతజ్ఞతలు తెలిపిన పీసరి



మహేష్ కుమార్ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 14):**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన పీసరి మహిపాల్ రెడ్డి శనివారం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వ కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజల్లోకి చక్కగా తీసుకెళ్లాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసమూ ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా తన నియామకానికి సహకరించినందుకు మహేష్ కుమార్ గౌడ్‌కు మహిపాల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పత్తి కే మొగ్గు ... : జోరుగా ఖరీఫ్ సాగు



పెద్దేముల్ మండలంలో పత్తి పంటను సాగు చేస్తున్న దృశ్యం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 14):**
మండలంలో ఖరీఫ్ సాగుమొదలైంది. ఈ సారి కూడ రైతులు పత్తి సాగుపై ఆసక్తి చూపుతున్నారు. గత వారం నుండి కురుస్తున్న వర్షాలకు మండలంలోని పెద్దేముల్, గోపాల్‌పూర్, నాగులపల్లి, మంబాపూర్, మారేపల్లి, జనగాం, బుద్దారం, గాజీపూర్, ఇందూరు, రుద్రారం, హన్మాపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో రైతులు విత్తనాలు పెట్టడం మొదలు పెట్టారు. కేంద్ర ప్రభుత్వం పత్తి, కంది, వరి పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతులు పత్తి, కంది, వరి పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. పత్తి, కందితో పాటు అంతర పంటలుగా మినుము, పెసర పంటలను కూడ రైతులు సాగుచేస్తున్నారు. కాగ ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందచేయడం పోవడంతో రైతులు మార్కెట్లో ఖరీదు చేసి సాగు చేయడం జరుగుతుందన్నారు. అదే విదంగా ఎరువుల సమస్యలు రాకుండా అందుబాటుల్లో ఎరువులు ఉంచాలని పలు గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# హైటెక్ బైకు దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల అరెస్ట్

▶▶ 11 బైకులను స్వాధీనం చేసుకున్న పోలీసులు ▶▶ ఆర్టిఏ వాలెట్ ద్వారా డూప్లికేట్ ఆర్సిల తయారు

▶▶ చాకచక్యంగా హైటెక్ బైకు దొంగతనాల కేసును చేదించిన శంకర్పల్లి పోలీసులు ▶▶ శంకర్పల్లి పోలీసులను అభినందించిన ఏసిపి రమణ గౌడ్






శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూన్ 14) హైటెక్ బైకు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను శంకరపల్లి పోలీసులు అరెస్టు చేశారు. శనివారం రోజున శంకర్పల్లి పోలీస్ స్టేషన్లో నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్, శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా శంకర్పల్లి పరిసర ప్రాంతాలలో వరుసగా జరుగుతున్న బైకు దొంగతనాల విషయంలో ఒక టీంను ఏర్పాటు చేశామని తెలిపారు. గత 15 రోజులుగా ఈ టీం బైక్ దొంగతనాల నిందితుల కోసం గాలిస్తుండగా, విశ్వసనీయ సమాచారం మేరకు శంకర్పల్లిలోని డబుల్ బెడ్ రూమ్ లో నివాసముంటున్న బొగ్గ శ్రీనివాస్, డబుల్ బెడ్ రూమ్ పార్కింగ్లో తనకు సంబంధించిన మూడు బైకులను పోలీసులు తనిఖీ చేయగా నెంబర్ ప్లేట్ కు, చాసిస్ నెంబర్ తేడా ఉండడంతో పోలీసులు శ్రీనివాసును గట్టిగా ప్రశ్నించారు. పోలీసులు ప్రశ్నించడంతో శ్రీనివాస్ తాను గుడిమల్కాపూర్, అత్తాపూర్, నార్సింగ్, మెహిదీపట్నం, శంకర్పల్లి లలో 11 బైకులను దొంగతనం చేశాడని ఒప్పుకున్నాడని తెలిపారు. దొంగతనం చేసిన బైక్ ల కంపెనీ, మాడల్ గల వేరే బైక్ ల నెంబర్ ప్లేట్లు ఫోటోలు తీసి, తాను దొంగతనం చేసిన బైక్లకు అదే నెంబర్ ప్లేటు తగిలించి, ఆర్టిఏ వాలెట్ ద్వారా డూప్లికేట్ ఆర్సిని తయారు చేసేవాడని తెలిపారు. ఈ బైక్లను తన స్నేహితుడు నాగరాజుతో అమ్మించి, వచ్చిన డబ్బులను ఇద్దరూ పంచుకునే వారని తెలిపారు.కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాస్ మరియు నాగరాజును రిమాండ్ కు తరలించారు. చాకచక్యంగా హైటెక్ బైకు దొంగతనాల కేసును చేదించిన శంకర్పల్లి శ్రీ ఐ శ్రీనివాస్ గౌడ్, మరియు సిబ్బందిని ఏసిపి రమణ గౌడ్ అభినందించారు.

ఆర్టిఏ అధికారులు ఆర్టిఏ వాలెట్ ద్వారా ఆర్సి డౌన్లోడ్ చేయడానికి మొబైల్ కు ఓటిపిని లింక్ చేయాలి శంకర్పల్లి శ్రీ ఐ శ్రీనివాస్ గౌడ్

ఆర్టిఏ అధికారులు ఆర్టిఏ వాలెట్ ద్వారా ఆర్సి డౌన్లోడ్ కావడానికి రిజిస్ట్రేషన్ గల వ్యక్తి నెంబర్ కు ఓటిపి లింకు చేయాలని శంకర్పల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. లైకులు దొంగలించిన వ్యక్తులు ఆర్టిఏ వాలెట్ ద్వారా డూప్లికేట్ ఆర్సిని తయారుచేసి దొంగతనం చేసిన బైకులు అమ్ముతున్నారని అన్నారు. వీటిని అరికట్టాలంటే ఆర్టిఏ అధికారులు కొన్ని నియమ నిబంధనలు కేటాయించాలని తెలిపారు. బైక్ నెంబర్ ప్లేట్లు తయారు చేసే రేడియం షాపు యజమానులకు ప్రత్యేక నియమ నిబంధనలు ఆర్టిఏ అధికారులు విధించాలని అని అన్నారు. ఇలాంటి హైటెక్ బైకు దొంగతనాలు జరగకుండా నివారించడానికి ఆర్టిఏ అధికారులు కూడా తమకు సహకరించాలని తెలిపారు.

# పాఠశాల మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తాం

### ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 14): పాఠశాలల మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని నేదునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలల రోడ్డు కు ఎస్ డి ఎఫ్ నిధులు 9 లక్షలతో సీసీ రోడ్డును మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలకు రావడానికి ..వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని రోడ్డు వేయడం ద్వారా విద్యార్థులు బాధలు తీరుతాయని అన్నారు. మోడల్ స్కూల్ దగ్గర వరకు మిగతా 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ ను త్వరలో మంజూరు చేయిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్, ఏఎంసి డైరెక్టర్ అంకగల పుష్ప దర్శన్, కందుకూరు మండల యూత్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తుల . వెంకటేష్, గ్రామ అధ్యక్షులు బొంత్ర సురేష్, ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ ఎన్. నాగరాజ్, గ్రామ అధ్యక్షులు కృష్ణ,గాదె కుమార్, మాజీ సర్పంచ్ పి. యాదిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బి. శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ ఏ నరసింహ, ఏ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్, వి బాబు, జి రాములు, పాండురంగారెడ్డి, ఎం. రాములు, కే మహేష్, ఎం. మహేందర్, ప్రవీణ్ రెడ్డి, శ్రీరాములు, పాండు, ఏం శ్రీశైలం, జగదీష్, వి వెంకటేష్, మల్లగల శ్రీశైలం, ఏ.మహేందర్, కుమార్,ఏ పాండు, విజయ్, బి శంకర్,తదితరలు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం భవనానికి నిధులు కేటాయించండి

▶▶ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఆరుట్ల ముదిరాజ్ సంఘం నాయకుల వినతి ▶▶ సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 14) : అసంపూర్తిగా ఉన్న ముదిరాజ్ సంఘం భవనానికి నిధులు కేటాయించాలని శనివారం ఆరుట్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి విన్నవించారు. ఈ మేరకు సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తన నిధుల

▶▶ రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్యే

నుండి రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ముదిరాజ్ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ ముదిరాజ్, ఎడ్మ నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జనిగే వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, కాంగ్రెస్ నాయకులు గుడ్డిమల చంద్రయ్య, మార సురేష్, గ్రామశాఖ అద్యక్షుడు రావుల భాషయ్య, కార్యదర్శి దాసరమోని రమేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అద్యక్షుడు వెదిరే సికిందర్ రెడ్డి, నాయకులు బుట్టి కృష్ణ, ముదిరాజ్ సంఘం నాయకులు యాదగిరి, గిరి ప్రసాద్, నూకం లక్ష్మయ్య, కావలి యాదయ్య, బొంద్రమోని లక్ష్మయ్య, దాసరమోని అంజయ్య, నాగేష్, కావలి దర్శన్, బుట్టి జంగయ్య, పిడుగు నర్సింహ, నూకం శేఖర్ ముదిరాజ్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు బాగు చేయించి ప్రజల ప్రాణాలు కాపాడాలి : సీపీఐ డిమాండ్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 14) ః రోడ్లు అధ్వాన్నంగా మారి ప్రజల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి మండిపడ్డారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ వద్ద హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు, ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు ఇదే రోడ్డుపై ప్రతి రోజు రాకపోకలు సాగిస్తున్నారని, రోడ్డుపై ఏర్పడిన గుంతలతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారన్నారు. వర్షాకాలం రాకముందే గుంతలమయంగా ఏర్పడిన రోడ్డుకు మరమ్మత్తులు చేయడం లేదని మండిపడ్డారు. గతంలో యువకులు స్వంత డబ్బులతో మరమ్మత్తులు చేసిన ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. ప్రతి రోజు ఇదే రోడ్డుపై రాకపోకలు సాగించే స్పీకర్, ఎమ్మెల్యేలకు గుంతలు కనిపించడం లేదా అని మండిపడ్డారు. రోడ్డును బాగు చేయకపోతే కర్షకులు, కార్మికులతో పెద్ద ఎత్తున్న హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షులు మక్బుల్, మహిళా అధ్యక్షురాలు వడ్ల మంజుల, లలిత, పడమటి పెంటయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

# టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మకు ఘన సన్మానం

★ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు




మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 14) : ఇటీవల టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పేరూరి ప్రసన్న కుమార్ శర్మను శనివారం పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని , ఇందుకు నిదర్శనం ప్రసన్న కుమార్ శర్మ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం కావడమే నిదర్శనమని అన్నారు. పార్టీని నమ్ముకొని పార్టీలో కొనసాగుతూ.. నిబద్ధతో పనిచేసిన ప్రసన్న కుమార్ శర్మ కృషిని గుర్తించి పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అద్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ జనిగే వెంకటేష్, మాజీ ఎంపిటిసి ఎడ్మ నరేందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్, మాజీ మండల అద్యక్షుడు ముచ్చర్ల వెంకటేష్, సీనియర్ నాయకులు జిలమోని సత్తయ్య ముదిరాజ్, రాజప్ప, మాదగోని జంగయ్య గౌడ్, నేనావత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్- బీజాపూర్

## రహదారి పనులు వేగవంతం చేయించండి

**- చేవెళ్ల కాంగ్రెస్ యువనేత శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి**

**చేవెళ్ల,మేజర్ న్యూస్ (జూన్ 14)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చేవెళ్ల మండల కాంగ్రెస్ యువ నాయుకుడు సామ శ్రీనివాస్ రెడ్డి నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. పోలీస్ అకాడమి నుండి చేవెళ్ల మీదుగా మన్నేగూడ వరకు హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరిస్తూ పనులు వేగవంతం చేయించాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చేవెళ్ల మండలం, ఖానాపూర్ గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు ఉందని, దానిని త్వరితగతిన క్లియర్ చేయించి హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణ పనులను పూర్తి చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు.



సీఎంను కలిసిన శ్రీనివాస్ రెడ్డి

## సాంస్కృతిక 'రత్న' పురస్కారాలు ప్రదానం..



ముషీరాబాద్,మేజర్న్యూస్ : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో 'సాంస్కృతిక రత్న'పురస్కారాలను త్యాగరాయగానసభలో ప్రదానం చేసారు. సి.రామకృష్ణ(రైల్వే),డా.రామరాజు శ్రీనివాసరావు,లంక లక్ష్మీనారాయణ, వడ్లకొండ వెంకటరావు,వి.శైలజ,-అతిథులుగా పాల్గొన్నారు.పద్మశ్రీలత యాంకరింగ్ నిర్వహించారు.వీవీరాఘవరెడ్డి,జీవీఆర్ ఈ వేడుకను నిర్వహించారు.పురస్కార స్వీకర్తలు వీరే-రామరాజు లక్ష్మీశ్రీనివాస్ (సంగీతరత్న), సయ్యద్ జానీ బాష(సాహిత్యరత్న),యం.సాయిసుప్రియ(నాట్యరత్న)-ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. చేబియ్యం అమృత(భరతనాట్యం),శేభభట్టార్ ఆరోహి శరణ్య(కూచిపూడి)-నృత్యప్రదర్శనలు విశేషంగా అలరించాయి.

## నారాయణదాసుకు ఘన నివాళులు



ముషీరాబాద్, మేజర్న్యూస్ :ఎం.నారాయణదాసు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు నారాయణదాస్ వర్ధంతి సభ జరిగింది.ఈ కార్యక్రమంలో తొలిదశ ఉద్యమకారులు, నారాయణదాసు సహచరులు పాల్గొన్నారు.సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, చెన్నమనేని బాలకిషన్ రావు,,డా.భగవంతరావు,ప్రొ.డి.భగవాన్రెడ్డి,డా.ఏ.సురేందర్,హరీత్రుడా,ప్రకాశ్సింగ్,జే.రామకృష్ణారావు,జల్లిపద్మయ్య,నరసింహ్మా పాల్గొన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి బీజం వేసినతెలంగాణ ఉద్యమరూపకర్త వరంగల్ ముద్దుబిడ్డ మడత నారాయణదాస్అని వక్తలు ఘననివాళులు అర్పించారు.నారాయణదాసు ఫౌండేషన్ ఫౌండర్ఛైర్మెన్ పన్నాల శ్రీరాములు ఈసభను నిర్వహించారు.

## బస్సు ఛార్జీల పెంపుపై ఆమ్ఆద్మీపార్టీ నిరసన




ముషీరాబాద్,మేజర్న్యూప్ఃబస్సు ఛార్జీల పెంపు ప్రజాస్వామ్యవిరుద్ధమని ఆమ్ఆద్మీపార్టీ నేతలు బస్భవన్ వద్దధర్నా నిర్వహించారు.అధిక బస్సు ఛార్జీలు పేదలపై భార మని వారు పేర్కొన్నారు.20శాతం బస్ఛార్జీలు పెంచడం సరికాదని,చిరు ఉద్యోగుల క ంట కన్నీరు తెప్పిస్తున్న ఆర్టీసీ వైఖరికి వారు నిరసన వ్యక్తం చేసారు.ఎం.విజయ్,సుధారాణి,డా.లక్ష్యనాయుడు,బాబులాల్ పవార్, రాకేశ్రెడ్డి,సలాం,జావీద్ షరీఫ్,ఎండీసోహైల్,ఎండీ షాబాజ్,డి.తివారి,రెహెమాన్ షరీఫ్,జుహీ,ఇస్మాయిల్, ఆమ్ఆద్మీపార్టీనేతలు పాల్గొన్నారు.

## గాంధీనగర్ డివిజన్లో అమ్మ ఒడి...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అంగన్వాడీ కార్యక్రమంలో బాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ చేయించారు. అంగన్వాడీ కేంద్రాల్లో కొత్తగా చేరిన పిల్లలకు జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో వున్న అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది.సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ .వినయ్ కుమార్ పాల్గొన్నారు.అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు వై. నర్సమ్మ, డి.ప్రమీల, కౌసర్ బేగం, సభిత, ఆయా మాణిక్యమ్మ బీ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలైట్ హిల్స్ అపార్ట్మెంట్ వాసులను పరామర్శించిన మాధవి లత



హైదరాబాద్ మేజర్ న్యూస్ : మలక్ పేట్ ఆస్మాన్ ఘడ్ వెంకటాద్రి నగర్ ఎలైట్ హిల్స్ అపార్ట్మెంట్ లో పార్కింగ్ స్థలంలో అక్రమంగా నిర్మాణం పనులను బ్రహ్మానందం అనే వ్యక్తి అడ్డుకోవడంతో బిల్డర్ మరియు తన అనుచరులు బ్రహ్మానందం పై దాడి చేశారు. విషయం తెలుసుకున్న బిజెపి హైదరాబాద్ కంటెస్టెడ్ పార్లమెంట్ సభ్యురాలు మాధవి లత వానరసేన సభ్యులు మరియు సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి తో కలిసి అపార్ట్మెంట్ కుటుంబ సభ్యులను పరామర్శించినారు.శనివారం ఎలైట్ హిల్స్ అపార్ట్మెంట్లో బాధిత కుటుంబ సభ్యులను ఆరోజు జరిగిన సంఘట వివరాలపై అడిగి తెలుసుకున్నారు.అమాయకులైన నివాసులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఆసాంఘిక శక్తులను కఠినంగా శిక్షించాలని లేనిచో భారతీయ జనతా పార్టీ తరపున ఉద్యమిస్తామని అన్నారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాధవి లత మాట్లాడుతూ పార్కింగ్ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేస్తుండగా అపార్ట్మెంట్ వాసులు పలుమార్లు ఆపడం జరిగింది. అలాగే జిహెచ్ఎంసి అధికారుల దృాఎష్టికి తీసుకువెళ్లగిన కూడా ప్రయోజనం లేకపోవడంతో అపార్ట్మెంట్ వాసులు 2023 లో కోర్టు ద్వారా ఉత్తర్వులు తెచ్చుకున్నారు.మూడు సంవత్సరాల్లో ఆరుసార్లు అపార్ట్మెంట్ వాసులను ఎంఐఎం పార్టీ మలక్పేట్ ఎమ్మెల్యే బల్లాల తన వద్దకు పిలిపించుకొని కాంప్రమైస్ చేయడానికి పిల్చినట్టు చివరికి మహిళలను బెదిరించి తమ భర్త కాంప్రమైస్ కానీ ఎడల పోలీస్ స్టేషన్లో పెడతానని బెదిరించినట్టు మాధవి లత తెలిపారు.మూడు రోజుల కింద తిరిగి అపార్ట్మెంట్ పార్కింగ్ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేస్తుండగా అపార్ట్మెంట్ లో నివసించే బ్రహ్మానందం పై ఎంఐఎం గూండాలు తీవ్రంగా గాయపరచడంతో స్థానికులు సైదాబాద్ సాయి నర్సింగ్ హోమ్ కు తరలించారు.గతంలో అపార్ట్మెంట్లో ప్రతిష్టించిన వినాయకుని విగ్రహాన్ని దుండగులు 3సార్లు అక్రమంగా తొలగించినందున.మలక్పేట్ లో ఎంఐఎం తో జీవించాలంటే ప్రజలు ప్రాణాలకు తెగించి జీవించాల్సి వస్తుందన్నారు. ఖబర్దార్ ఎవరైనా ఎలైట్ హిల్స్ అపార్ట్మెంట్ వాసులపై కన్నెత్తి చూస్తే రాజ్యాంగపరంగా ఎంత దూరమైనా వెళ్తానని మాధవి లతో తెలిపారు.అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అపార్ట్మెంట్ నివాసి బ్రహ్మానందం పై దాడికి పాల్పడిన ఎంఐఎం గుండాలను కఠినంగా శిక్షించాలని మాధవి లత డిమాండ్ చేశారు.బిజెపి నాయకులు మరియు అపార్ట్మెంట్ నివాసులతో కలిసి మాధవి లత గణపతి విగ్రహాన్ని పున: ప్రతిష్టించినారు.అపార్ట్మెంట్ వాసులు ఎటువంటి భయాందోళనలకు గురికా వద్దని ఎటువంటి ఆపద వచ్చిన మేమున్నామని మాధవి లత భరోసా కల్పించారు.రాష్ట్రీయ వానరసేన సభ్యులు, అనంతరం దాడికి గురైన అపార్ట్మెంట్ వాసి బ్రహ్మానందం ను సాయి నర్సింగ్ హోమ్ లో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ వానరసేన జాతీయ అధ్యక్షులు నామ్ రామ్ రెడ్డి, వ్యవస్థాపక సభ్యులు మాధవరెడ్డి, వానరసేన సభ్యులు మరియు భారతీయ జనతా పార్టీ , నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం




హయత్ నగర్, మేజర్ న్యూస్: రాజీమార్గమే రాజ మార్గం అని హయత్ నగర్ న్యాయమూర్తి సల్మా ఫాతిమా అన్నారు. శనివారం హయత్ నగర్ పోర్టు సముదాయంలో 14వ వాదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో 7వ మెట్రోపాలిటన్ ఇంచార్జి మేజిస్ట్రేట్ నర్మద, వనస్థలిపురం ఎసిపి కాశి రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లావణ్య కుమార్, బెంచ్ మెంబర్లు సంతోష్ కుమార్ గౌడ్, సరిత, శివ కుమార్, జయసుధ దేవి, హయత్ నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోడెం ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి బండి నరేష్, ఉపాధ్యక్షులు మేకల సతీష్, కోశాధికారి ఈశ్వర్ గౌడ్, సీనియర్ న్యాయవాది రామ్ మోహన్, సభ్యులు కిక్కర గోపీ శంకర్, సూపరెటిడెంట్ దార రాములు, హయత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్, వనస్థలిపురం ఎస్ హెచ్ వోలు నాగరాజు గౌడ్, అశోక్ రెడ్డి, మహేష్ గౌడ్, కోర్ట్ కానిస్టేబుళ్లు, న్యాయ వాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న.... శ్రీ సిద్దిబుద్ది సమేత గణపతి స్వామి....

### శ్రీ సీతారామ వీరాంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

చార్మినార్, మేజర్ న్యూస్:హైదరాబాద్ పాతబస్తీలోని దూద్ బౌలి నందువున్న శ్రీ సిద్దిబుద్ది సమేత గణపతి స్వామి.... శ్రీ సీతారామ వీరాంజనేయస్వామి వార్ల బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమం జరుగుతోంది. ఇందులో భాగంగా శనివారంనాడు మహేశ్వరం శ్రీనివాస చారి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులతోపాటు ప్రముఖులైన నాగేశ్వర చారి, వెంకటాచల ముదిరాజ్ తో పాటు కామటిపుర పోలీస్ స్టేషన్ పోలీసు ఉన్నతాధికార్లు సిబ్బంది కూడా పాల్గొన్నారు.



## ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ 2025ను ఘనంగా నిర్వహించిన ప్రైడ్ ఇండియా అవార్డ్స్

హైదరాబాద్, మేజర్న్యూస్: సోమాజీగూడాలోని ది పార్క్ హోటల్లో ప్రైడ్ ఇండియా అవార్డ్స్ ఆధ్వర్యంలో ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ 2025 ను ఘనంగా నిర్వహించారు. భారత సమాజంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తులు, సంస్థలను ఈ వేడుకలో అవార్డులతో గౌరవించింది. విద్య, ఆరోగ్య, వ్యాపార, వినూత్నత, సంస్కృతి వంటి విభాగాల్లో ఉత్తమతను ప్రదర్శించినవారిని గుర్తించి అవార్డులు ప్రదానం చేశారు.ఈ ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ ప్రదానోత్సవానికి దక్షిణాది నటి కావ్యా థాపర్, నారీ పురస్కార్ గ్రహీత కె. రాధాదేవి, జియోలాజిస్ట్, సేక్రెడ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డా. వాసుదేవ్ వీ.ఎన్. ముఖ్య అతిథులుగా హాజరై అవార్డులను అందజేసి విజేతలను అభినందించారు.

# రైతుల భూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : కెఎల్ఆర్



**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్14):** కొంగరకుర్దు దళిత రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి కిచ్చెన్నకు సర్వేనంబర్ 73లో 43ఎకరాల ప్రభుత్వ భూమిని దళితులు 7దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.అయితే 2009లో హౌసింగ్ బోర్డుకు ఈ భూమిని కేటాయించారని ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకునేందుకు రావటంతో రైతులు అవాక్కైయ్యారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. తమకు ఇచ్చే పరిహారం చెప్పకుండా భూమిని తీసుకోవద్దంటూ కేఎల్ఆర్ కు రైతులు, మహిళలు విజ్ఞప్తి చేశారు.

కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తప్పుడు సర్వేనంబర్ తో అగ్రిమెంట్లు చేసుకోవటం జరిగిందని తమకు సంబంధం లేదని లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యపై వెంటనే ఆర్డీవోతో మాట్లాడి అన్ని వివరాలు కెఎల్ఆర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొంగరకుర్దు రైతుల సమస్యను ఐటి మంత్రి శ్రీధర్ బాబు,రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రావిర్యాల కాంగ్రెస్ నాయకులు సహా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యంనంపేట్ అంబేద్కర్ విగ్రహం కళ్ల అద్దాలు తొలిగించి ఫినిషింగ్ ద్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూన్ 14):** పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ గ్రామంలోని చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం కళ్ళ అద్దాలు తీసివేసి చుట్టు ఉన్న ఇనుప ఫినిషింగ్ ను గుర్తు తెలియని వ్యక్తులు ద్వంసం చేశారు. ఈ మేరకు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీసాల రాజేష్ కుమార్, బిజేపి నాయకులు పత్తెపు పాండు రాజు శుక్రవారం పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణ బహుజనులు ఆరాధ్య దైవం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఇలాంటి ద్వంసం చేయడం దురదృష్టకరమని, ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమానికి 100 రోజులు...






**మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 14):** ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తలపెట్టిన గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమానికి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఏర్పాటుచేసిన వేడుకలలో మాజీ మంత్రి, ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్ర నగర్ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ ఇంచార్జి కార్తీక్‌రెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీతారాం దూళిపాళ మాట్లాడుతూ మణికొండ మున్సిపల్‌లోని ప్రజల సమస్యలు తీర్చడంలో బిజెపి, కాంగ్రెస్ విఫల మయ్యాయని అన్నారు. మున్సిపల్‌లోని మంచినీరు, పబ్లిక్ టాయిలెట్లు, విద్యుత్, వీధీ లైట్లు, ట్రాఫిక్ సమస్యల, డ్రైనేజి, సిసి రోడ్లు, నాలాలు, దోమల నివారణ, కుక్కల బెడదలాంటి సమస్యలు తీర్చలేకపోయిందని అన్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మట్లాడుతూ ఇలాగే ప్రజలలోకి వెళ్లి వారి సమస్యలు తెలుకోని వారికి కావలిసిన సధుపాయాలను కల్పించాలని కొరారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల వెన్నంటి ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి

## కలెక్టర్‌కు అదనపు కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారిణి స్వాగతం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్,14):** మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మిక్కిలినేని మను చౌదరి జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు వేదోచ్చారణ మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, డి. విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి జెవెల్బి హరిప్రియ, ఆర్డీవోలు వెంకట ఉపేందర్ రెడ్డి, శ్యామ్ ప్రకాష్, జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మార్వోలు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

# చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



## – మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

**చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 14) :** ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. మండల పరిధిలోని ఎన్కేపల్లి చౌరస్తాలో తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించి చెట్లు నాటారు. ఈకార్యక్రమా నికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్రమోడీ పర్యావరణ పరిరక్షణ కోసం మాకే నామ్ ఏక్‌ఫెడ్ అభియాన్ కార్యక్రమం చేపట్టారని, ప్రతి ఒక్కరు తమవంతుగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ప్రధాని మోడీ చేపట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, దిషా కమిటీ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొబ్బిలి కుమార్‌గౌడ్, మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, కృష్ణ, ఉమాశంకర్‌రెడ్డి, ధనూష్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# అంబులెన్స్‌లో మహిళ ప్రసవం



**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్14):** 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవించింది. కొడంగల్ మండల పరిధిలోని చిట్లపల్లి తండాకు చెందిన గర్భిణి శ్రీవాణికి శుక్రవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌లో తాండూర్ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే శ్రీవాణి ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రవీందర్, పైలట్ కలీమ్ తెలిపారు. అనంతరం వారిని మాతాశిశు ఆసుపత్రిలో చేర్పించారు.